# మన(సు)లో మాట

సంఘమిత్ర కార్యవర్గం పాఠకులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తోంది. ముఖచిత్రము బాగుందని చాలా మంది ఈ-మెయిలు పంపించడము ఆనందాన్నిచ్చింది. మన చుట్టుప్రక్కల అంతా అందమైన దృశ్యములు చూస్తునే ఉంటాం కదా! అటువంటి దృశ్యములలో ఒకటి మా కెమెరాలో బంధించి ముఖచిత్రముగా వెలువరించాము. మా శక్తి మేరకు విలువైన విషయములను మీకు అందించే ప్రయత్నం చేస్తున్నాము. మరికొన్ని చేతులు కలిస్తే పని సుళువు అవుతుందనేది మీకు తెలియనిది కాదు. మీరు ఈ విషయములో చేయూతనివ్వదలిస్తే, దయచేసి susri@sanghamitra.org కి ఈ-మెయిలు పంపించండి.

మేధావధానము, నా స్మృతి పథంలో ఒక రోజు, పేను - పెసరచేను విశ్లేషణ, బ్రహ్మార్పణమంటే? శీర్షికలు చాలా బాగున్నాయని చాలామంది వ్యక్తీకరించడం మాకు నూతనోత్సాహన్నిచ్చింది. ఈ సంవత్సరములో క్రొత్త విషయములను అమలు పరచడానికి మీరు నిర్ణయం తీసుకునే ఉంటారు. మీ ఆకాంక్షలు సఫలీకృతం కావాలని కోరుకుంటూ, ఈ సంవత్సరములో అన్నిటా పురోగతి సాధించాలని మనసారా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాము. ఈ సంవత్సరము సంఘమిత్ర సేవాకార్యక్రమములపై దృష్టి నిలపాలని నిర్ణయించింది. ఈ సందర్భముగా మరికొన్ని క్రొత్త పథకములను రూపొందించింది. వాటిలో ముఖ్యముగా మనకు తెలిసిన వేదములకు సంబంధించిన జ్ఞానమును నలుగురికీ అందించడం; శక్తి కొలది కొన్ని కుటుంబములకు అవసరములకు సరిపడు బట్టలు, ఆహారము, విద్యార్థులకు పుస్తకములు అందించడం వంటివి కొన్ని. మీరూ ఈ కార్యక్రమములో పాలుపంచుకోదలిస్తే, సంఘమిత్ర కార్యవర్గాన్ని ఫోను ద్వారాగాని, ఈ-మెయిలు ద్వారా గాని సంప్రదించగలరు.

ఈసారి సంచికలో 'సంక్రాంతి - ముగ్గులు' ముఖచిత్రం, దాని గురించి వివరణ 'ముఖచిత్రంగురించి మూడు ముక్కలు'లో చదువవచ్చు. ప్రవాసాంధ్రుల పేజీలో సెయింట్ లూయిస్‌లో జరిగిన కొన్ని కార్యక్రమాల వివరములు తెలియజేయడం జరిగింది. మీ ఆదరాభిమానములకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మళ్ళీ ఉగాది సంచికలో కలుద్దామా! అంతవరకు సెలవు. అభినందనలతో ...

సంఘమిత్ర సంపాదక వర్గం.